## 229వ అధ్యాయం

# ٢٢٩ - بَابُ اسْتِحْبَابِ صَوْمِ الاثْنَيْنِ وَالْخَمِيسِ

# సోమ, గురువారాల్లో ఉపవాసం ఉండటం పుణ్యప్రదం

١٢٥٦ - عن أَبِي قَتَادَةَ رَضِيَ اللهُ عَنْهُ، أَنَّ رسولَ اللهِ ﷺ سُئِلَ عَنْ صَوْمِ يَوْمِ الاثْنَيْنِ فَقَالَ: «ذلك يَوْمٌ وُلِدْتُ فِيهِ، وَيَوْمٌ بُعِثْتُ، أَوْ أُنْزِلَ عَلَيَّ فِيهِ» رواه مسلمٌ.

1256. హజ్రత్ అబూ ఖతాదా (రజి) కథనం: దైవప్రవక్త (సల్లం)ను సోమ వారం నాటి ఉపవాసం గురించి విచారించటం జరిగింది. అందు కాయన సమాధానమిస్తూ, "అది నా పుట్టిన రోజు, నేను దైవప్రవక్తగా నియమించ బడిన రోజు (లేక) నాపై వహీ అవతరణ ప్రారంభమైన రోజు" అని వివరించారు. (ముస్లిం)

*(సహీహ్ ముస్లింలోని ఉపవాసాల ప్రకరణం)*

## ముఖ్యాంశాలు

సోమవారం తన పుట్టిన రోజు, తను దైవప్రవక్తగా నియమించబడిన రోజు అయినందున ఆ సంతోషదినాన తాను ఉపవాసం పాటిస్తానన్నదే దైవప్రవక్త (సల్లం) ప్రవచన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా చెప్పుకోవలసిన ముఖ్య విషయమేమిటంటే దైవప్రవక్త (సల్లం) తన జీవితంలో ఎన్నడునూ "పుట్టిన రోజు పండుగ" (Birth day) జరుపుకోలేదు. కాకపోతే ప్రతి సోమవారం ఉపవాసముండేవారు, అంతే! కాని నేడు ఒక వర్గం వారు ఏడాదికోసారి ఎంతో ఆర్భాటంగా దైవప్రవక్త వారి పుట్టినరోజు పండుగ జరుపుతున్నారు. అలాంటి వారికి ఈ హదీసు కనువిప్పు కావాలి. ఆ రోజున దైవప్రవక్త (సల్లం) కు అత్యంత ప్రియమైన ఆచరణ ఉపవాసం పాటించటం. ఆయన స్వయంగా ఆ రోజున ఉపవాసం పాటించేవారు. అలాగాకుండా "మీలాదున్నబీ" పేరుతో ఊరేగింపులు నిర్వహించటం, దీపాలు వెలిగించటం, మసీదుల్ని, వీధులను అలంక రించటం కోసం లక్షలు, కోట్లు ఖర్చుపెట్టడం - ఇవన్నీ సహవాస దోషం వల్ల ముస్లింలకు అబ్బిన దురాచారాలు మాత్రమే. వీటికి ఇస్లాం ధర్మంతో ఎలాంటి సంబంధం లేదు. ఇస్లామీయ విధుల్ని, ధర్మసూత్రాలను తుంగలో తొక్కి కేవలం ఆర్భాటంతో 'మీలాదున్నబీ' పండుగ జరుపుకుంటే దైవప్రవక్త (సల్లం) పట్ల కపట ప్రేమను ప్రదర్శించినట్లే అవుతుంది.

١٢٥٧ ـ وعَنْ أبي هُرَيْرَةَ رَضِيَ اللهُ عنه عَنْ رسولِ اللهِ ﷺ قالَ: «تُعْرَضُ الأعْمَالُ يَوْمَ الاثْنَيْنِ وَالخَمِيسِ، فَأُحِبُّ أَنْ يُعْرَضَ عَمَلِي وَأَنَا صَائِمٌ» رَوَاهُ التِّرمِذيُّ وقالَ: حديثٌ حَسَنٌ، ورواهُ مُسلمٌ بغيرِ ذِكرِ الصَّوْم.

1257. హ్రజత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: సోమ మరియు గురువారాల్లో (దేవుని సన్నిధిలో దాసుల) ఆచరణలు ప్రవేశపెట్టబడతాయి. అందుకని నేను ఉపవాసిగా ఉన్న స్థితిలో నా ఆచరణ ప్రవేశపెట్టబడటాన్ని నేనిష్టపడతాను. (తిర్మిజీ)

తిర్మిజీ దీనిని 'హసన్' కోవకు చెందిన హదీసుగా పేర్కొన్నారు. ఇమామ్ ముస్లిం కూడా ఈ హదీసుని వెలికి తీశారు. అయితే అందులో ఉపవాస ప్రస్తావన లేదు.

(సుననె తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు - సుననె ముస్లింలోని సత్కార్యాల ప్రకరణం)

/ సహీహ్ ముస్లింకు చెందిన హదీసు మున్ముందు అధ్యాయాల్లో రాబోతోంది. 1570వ హదీసు చూడండి.

١٢٥٨ ـ وَعَنْ عَائشةَ رَضِيَ اللهُ عَنْها قَالَتْ: كانَ رسولُ اللهِ ﷺ يَتَحَرَّى صَوْمَ الاثْنَيْنِ وَالخَمِيسِ. رواه الترمذيُّ وقال: حديثٌ حسنٌ.

1258. హ్రజత్ ఆయిషా (రజి.అన్హా) కథనం: దైవప్రవక్త (సల్లం) సోమ గురు వారాల్లో ఎంతో శ్రద్ధాసక్తులతో ఉపవాసం పాటించేవారు. (తిర్మిజీ-హసన్)

(సుననె తిర్మిజీలోని ఉపవాస అధ్యాయాలు)